Coverage Report: TCS IT Wiz – Bengaluru Edition

| Published Date: | 4 Aug 2017 | Publication: | Eenadu |
|---|---|---|---|
| Edition: | Bangalore | Page No: | 5 |

# పీఎస్‌బీబీ విద్యార్థుల ప్రతిభ

**బెంగళూరు సిటీ:** పాఠశాల స్థాయిలోనే సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా నిర్వహించిన టీసీఎస్ ఐటీవిజ్ పోటీల్లో నగరానికి చెందిన పీఎస్‌బీబీ ఎల్ఎల్‌పి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ బెంగళూరు స్థాయిలో పోటీలు నిర్వహించింది. ప్రాథమిక దశలో గెలుపొందిన 6 బృందాలకు గురువారం స్థానిక చౌడయ్య స్మారక మందిరంలో తుది పోటీ నిర్వహించారు. ఈ పోటీలో స్థానిక పీఎస్‌బీబీ ఎల్ఎల్‌పి పాఠశాలకు చెందిన ఆర్యన్ పటేల్, ప్రణవ్ ప్రభులు విజేతలుగా నిలిచారు. ఎన్‌పీఎస్ ఇందిరానగర విద్యార్థులు ముక్త జోషిపుర, రోహన్ కపూర్‌లు రన్నరప్‌గా నిలిచారు. విజేతలకు రూ. 60 వేలు, రన్నరప్‌కు రూ. 40 వేలు నగదు బహుమతి అందజేశారు. ఆరు బృందాలకు సాంకేతిక ఉపకరణాలు పంపిణీ చేశారు. 8-12వ తరగతుల విద్యార్థులకు నిర్వహించే క్విజ్ పోటీల్లో ఆటోమేషన్, కంటెక్చువల్ నాలెడ్జ్, మిషన్ స్టడీ, ఏజిల్ తదితర ప్రధాన అంశాలపై విషయ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి కె.జైరాజ్, ఏడీజీపీ భాస్కర్‌రావు, టీసీఎస్ బెంగళూరు ఉపాధ్యక్షులు నాగరాజ్ ఇజారి తదితరులు పాల్గొన్నారు.




విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న కె.జైరాజ్ తదితరులు